The Scrutinizer will submit her report to the Chairperson and Managing Director of the Company or to any other person authorized by the Chairperson after the completion of the scrutiny of the remote e-voting. The results of the remote e-voting on the resolutions set forth in the Notice shall be announced on or before **Tuesday, December 29, 2026**. The said results will be intimated to the Stock Exchange i.e. NSE at www.nseindia.com, where the shares of the Company are listed and displayed on the Company's website at www.bagconvergence.in and also on the website of NSDL i.e. www.evoting.nsdl.com.

By Order of the Board of Directors
For B.A.G. Convergence Limited
Sd/-
Kriti Jain
Company Secretary
ACS: 68277

Place : Noida
Date : November 27, 2026

The Singareni Collieries Company Limited

(A Government Company)
Regd. Office: Kothagudem – 507101, Telangana.

E-PROCUREMENT TENDER NOTICE

The following tenders have been floated through the Telangana State e-Procurement Portal/Conventional. For further details, please visit **http://tender.telangana.gov.in/** and **https://scclmines.com/**

NIT/Enquiry No. Description/Subject - Last date and time.
E132G00196 - Procurement of SME explosives, LDC explosives and accessories for use in OB blasting at all the OCPs of SCCL for a period of 2 years - **14.12.2026- 17.00 Hrs**.
E142G00166 -Transportation and Delivering of Bottom Ash from STPP Jaipur Hydrobin Bunkers to GDK-1 and 3 incline and GDK-2 and 2A Inclines, including Re-handling for a period of two years - **16.12.2026-15.00 Hrs.**
E152G00200 - Procurement of Steel Square Tube 49.5 x 3.6 mm for various areas of SCCL - **14.12.2026- 17.00 Hrs.** **GM (MP)**
NIT/Enquiry No. - Description/Subject-Estimated Contract Value - Last date and time.
CW/RD/e-55/2026-27, dt.18.11.2026 - M and R and other Miscellaneous civil works at Project office complex, Base Work shop and Guest House at JVR OC mine, Sathupalli Area for the year 2026-27, Khammam District, Telangana State - Rs. 34,83,907/--**03.12.2026-04.00 PM.** **GM SPL**

PR/2026/ADVT/MP/SPL/116 **DIPR R.O. No. : 833-PP/CL-AGENCY/ADVT/2026-27, Date: 27-11-2026**

SUNDARAM MUTUAL — Sundaram Finance Group

Notice – cum – Addendum to the Scheme Information Document / Key Information Memorandum / Statement of Additional Information to the schemes of Sundaram Mutual Fund ('Fund')

A) Introduction of Instant Access Facility ("IAF") in Sundaram Overnight Fund

In pursuance of the SEBI Circular No. SEBI/HO/IMD/DF2/CIR/P/2017/39 dated May 8, 2017, pertaining to the Instant Access Facility ("IAF"). To enhance investor convenience and facilitate quicker access to funds, "Instant Access Facility ("IAF") shall be offered under Sundaram Overnight Fund ("the Scheme") Growth option with effect from 30th November 2026, for redemptions routed through website and mobile application of Sundaram Mutual Fund and KFINTECH, as follows:

Under this "IAF", the Scheme shall endeavor to credit redemption proceeds in the registered bank account of the investor offering Immediate Payment Service (IMPS) on the same day on which valid redemption request has been received. The facility shall be available on all days at all points of time. The salient features of this "IAF" are mentioned below:

Eligible Investors/Conditions The facility shall be available subject to the following requirements:

1. Indian Resident Individuals/ On behalf of Minor.
2. Core Banking System (CBS) and IFSC code are registered in the folio.
3. Investor's registered bank is Immediate Payment Service (IMPS) enabled bank listed at National Payments Corporation of India (NPCI).
4. Redemption is allowed through online mechanism and its only for Resident Individual Investor / On behalf of Minor.
5. Minimum Redemption under this "IAF": Rs.100/-.
6. Maximum Redemption is restricted to Rs.50,000/- or 90% of the current value of investment in the scheme (refer illustration), whichever is lower. This limit is applicable per day, per scheme, per investor.

Illustration

90% of the current value of available units.

Current value of available units shall be the value of available units as per last declared NAV (Number of available units X last declared NAV).

Available units are such units under the Scheme / Plan for which investor can place redemption request at any point of time (excluding units which are not cleared for funds realization or reconciliation, or under lien, or any dematerialized mode or any transaction pending for unit adjustments).

The decision of the Sundaram Mutual Fund ('Fund') in determining the Redeemable Balance shall be final.

Particulars	Scenario 1	Scenario 2
I) Current Value of available units (Number of available units X last declared NAV)	Rs.50,000	Rs.3,00,000
ii) Redeemable Balance (i X 90%)	Rs.45,000	Rs.2,70,000
Maximum Redemption Amount (ii) or Rs.50,000 whichever is lower)	Rs.45,000	Rs.50,000

Cut-Off timings and NAV applicability

1. Valid applications received before the regulatory cut-off time – the lower of (i) NAV of previous calendar day and (ii) NAV of calendar day on which the application is received.
2. Valid applications received after the regulatory cut-off time – the lower of (i) NAV of calendar day on which the application is received, and (ii) NAV of the next calendar day.

Scenarios under which Instant Access Facility may not be available

Following are the scenarios under which redemption received through this facility would be processed as normal redemption as per applicable SEBI guidelines:

- Redemption Requests (under this IAF) higher than cash set aside in the scheme based on past track record of such requests.
- Settlement / clearing issues at RBI / clearing bank.
- Liquidity issues in the scheme.
- Unpredictable operational problems and technical failures (e.g. a black out), occurred in spite of appropriate diligence.
- In the event AMC imposes restriction on normal redemptions due to any of the reasons specified in Scheme Information Document and Statement of Additional Information and as per process approved by SEBI. The above scenarios are only indicative and the AMC / Trustee reserves the right to add / to modify / to process the redemption as normal instead of "IAF" in any other circumstances beyond the control of AMC / Mutual Fund.

The Trustee / AMC reserves the right to not process any redemption / switch / systematic withdrawal or any such other request received through any other mode on any business day, i.e. physical, electronic etc. if an instant access facility request has been received and such "IAF" is pending to be processed. The Trustee / AMC reserves the right to change the terms and conditions of this "IAF" / withdraw the "IAF" at any point of time. The Trustee/AMC reserves the right to introduce the "IAF" on other online modes in future. Investors may also redeem their investments in the Scheme through other online and offline modes as currently provided in the Scheme Information Document of the Scheme.

B) Reduction in Minimum Redemption Amount through Instant Access Facility ("IAF") in Sundaram Liquid Fund

The Trustee Board has approved the reduction in minimum redemption in Sundaram Liquid Fund with the objective of enhancing investor convenience, operational processes, reduce transaction related dependecies experience and to provide investors with greater flexibility in availing services.

Particulars	Existing	Proposed
Minimum Redemption Amount in Sundaram Liquid Fund	Rs.1,000/-	Rs.100/-

All other terms and conditions of the Scheme Information Document(s) / Key Information Memorandum(s) / Statement of Additional Information will remain unchanged.

This addendum forms an integral part of the Scheme Information Document (SID) / Key Information Memorandum (KIM) / Statement of Additional Information (SAI) of the schemes of Sundaram Mutual Fund as amended from time to time.

For **Sundaram Asset Management Company Limited ,**
R. Ajith Kumar,
Company Secretary & Compliance Officer

Place: Chennai
Date: November 28, 2026

For more information please contact:
Sundaram Asset Management Company Ltd
(Investment Manager to Sundaram Mutual Fund)
CIN: U93090TN1996PLC034615

Corporate Office: 1st and 2nd Floor, Sundaram Towers, 46, Whites Road, Royapettah, Chennai-14.
Toll 1860 425 7237 (India) +91 40 2345 2215 (NRI)
www.sundarammutual.com
Regd. Office: No. 21, Patullos Road, Chennai 600 002.

Mutual Fund Investments are subject to market risks, read all scheme related documents carefully.

సీఎం వ్యాఖ్యలు రాజకీయ అహంకారమే

● బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తోపాటు బీజేపీ కార్యకర్తలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీయ అహంకారానికి, అహంభావానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. అధికారం కోసం పార్టీలు మారే చరిత్ర కాంగ్రెస్ నేతలదని, అధికారం ఉన్నా లేక పోయినా దేశం కోసం, పార్టీ సిద్ధాంతాల కోసం నిలబడే చరిత్ర బీజేపీ కార్యకర్తలదని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. కేవలం రెండు ఎంపీ స్థానాలతో ప్రస్థానం ప్రారంభించిన బీజేపీ, కోట్లాది మంది కార్యకర్తల త్యాగాలు, సిద్ధాంత బలంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. తెలంగాణలో 8 ఎంపీ స్థానాలు గెలుచుకున్న బీజేపీని చూసి రేవంత్ రెడ్డి చేస్తున్న చిల్లర వ్యాఖ్యలు ఆయన అసహనాన్ని తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. సామాన్య వృత్తులను కించపరచడం తగదని, కష్టపడి పని చేయడమే ఆత్మగౌరవమని హితవు పలికారు. కామారెడ్డిలో రేవంత్ రెడ్డిని ఓడించింది బీజేపీ సామాన్య కార్యకర్తలేనని, ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎదుగుదలపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు.

జర్మనీలో విద్యార్థినికి మరో రూ.6 లక్షల సాయం

● మళ్లీ తోడ్పాటునందించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పేద విద్యార్థుల ఉన్నతవిద్యకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లి అనివార్య పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిమళ అనే విద్యార్థినికి తక్షణమే రూ.6 లక్షల ఆర్థిక సాయం అందించడం ద్వారా మంత్రి కోమటిరెడ్డి అండగా నిలిచారు. గతంలోనూ కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పరిమళ ఉన్నత విద్య కోసం రూ.10 లక్షలు అందించారు. ఆమె చదువు పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. అయితే జర్మనీ చేరుకున్న తర్వాత డాక్యుమెంటేషన్ సమస్యలతో యూనివర్సిటీ ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ నిలిచిపోవడంతోపాటు, ఎక్స్‌పాట్రియో బ్యాంకు ఖాతా బ్లాక్ కావడంతో ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనీస రోజువారీ ఖర్చులకు కూడా డబ్బులు లేక అవస్థలు పడ్డారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి మరో రూ.6 లక్షలు అందించారు. డాక్యుమెంట్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ సాయం ఎంతో ఊరటనిస్తుందని పరిమళ తెలిపారు. జర్మనీ నుంచి విడుదల చేసిన వీడియో సందేశంలో మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఆయన సేవాభావాన్ని కొనియాడారు.

రేవంత్‌కు బీజేపీ భయం పట్టుకుంది

● కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం
● హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
● ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణలో బీజేపీ వేగంగా బలపడటాన్ని చూసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. ఆ భయంతోనే బీజేపీపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీపై చేసిన వ్యాఖ్యలను శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ తన గతాన్ని మరిచిపోయి మాట్లాడుతున్నారని డీకే అరుణ ఎద్దేవా చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రికి సొంత జిల్లాలోని మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రజలు బీజేపీ అభ్యర్థినే గెలిపించారని గుర్తుచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలోనూ, సిట్టింగ్ స్థానం మల్కాజ్‌గిరిలోనూ కాంగ్రెస్‌కు ఎదురైన రాజకీయ పరిణామాలను విస్మరించవద్దని హితవు పలికారు. సామాన్య కార్యకర్తల చేతిలో ఎదురైన ఓటములను గుర్తుంచుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో కలిసిపోటీ చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని డీకే అరుణ ఆరోపించారు. ఈ రాజకీయ అవగాహనలో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇప్పటివరకు కఠినచర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రెండు పార్టీలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, తులం బంగారం వంటి ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్‌కు రాజకీయంగా ముగింపు పలికారని, ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు కూడా రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

బాల్య వివాహాల రహిత తెలంగాణే లక్ష్యం

● మహిళా భద్రతా విభాగం డీజీ సౌమ్య మిశ్రా

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణను 2030 నాటికి బాల్యవివాహాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖలతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని మహిళా భద్రతా విభాగం డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేట ప్లాజా హోటల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 2024 నుంచి 2026 నవంబరు 25 వరకు 31 పోలీసు యూనిట్ల పరిధిలో 1,497 బాల్యవివాహాల కేసులు నమోదైనట్లు వెల్లడించారు. ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సౌమ్య మిశ్రా కోరారు. చిన్నారులపై లైంగిక నేరాలు జరిగిన సందర్భాల్లో పోక్సో చట్టం కింద కూడా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవడంతోపాటు పెండింగ్ కేసులు, దర్యాప్తులు, విచారణలను నిరంతరం సమీక్షిస్తామని తెలిపారు. బాల బాధితులతో పోలీసులు సున్నితంగా, గౌరవంగా వ్యవహరించేలా ప్రత్యేక అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. బాల్యవివాహాల రహిత తెలంగాణ లక్ష్య సాధనకు 2027 ఫిబ్రవరిలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ కార్యదర్శి సంపూర్ణ బెహురా, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రుతి ఓజా, సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్రి వర్సిటీ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

● డిసెంబర్ 21న ముఖ్య అతిథిగా హాజరు
● 1,140 మంది విద్యార్థులకు పట్టాలు..
● 17 మందికి బంగారు పతకాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. డిసెంబర్ 21న జరగనున్న ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి శివ్ ప్రతాప్ శుక్లా అధ్యక్షత వహించనున్నారని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వెల్లడించారు. స్నాతకోత్సవానికి 55 ఏళ్ల తర్వాత రాష్ట్రపతి హాజరుకానుండటం గర్వకారణమని ఉపకులపతి హర్షం వ్యక్తం చేశారు. 1969లో ప్రధాని ఇందిరాగాంధీ, 1971లో రాష్ట్రపతి వి.వి.గిరి, 1972లో ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు ఈ వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. అలాగే అప్పట్లో మాజీ సీఎంలు జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి, రాజశేఖరరెడ్డి కూడా స్నాతకోత్సవాలకు హాజరయ్యారని వివరించారు. ఈ స్నాతకోత్సవంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పీహెచ్‌డీ పూర్తి చేసిన 40 మంది, పీజీ పూర్తి చేసిన 100 మంది, యూజీ పూర్తిచేసిన 1,000 మంది విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా పట్టాలు ప్రదానం చేయనున్నారు. వివిధ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 17 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నారు.

బడి పిల్లలకు సింగరేణి భరోసా!

● తొమ్మిది ప్రాంతాల్లో కేంద్రీకృత వంటశాలలు..
● 4 లక్షల మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం
● ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా పౌష్టిక అల్పాహారం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: విద్యార్థుల చదువుకు ఆకలి అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ బ్రేక్‌ఫాస్ట్ పథకానికి సింగరేణి సంస్థ అండగా నిలుస్తోంది. రూ.61.44 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను కేటాయించింది. ఈ నిధులతో రాష్ట్రంలోని తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక కేంద్రీకృత వంటశాలలను ఏర్పాటు చేస్తోంది. వీటి ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న నాలుగు లక్షల మందికిపైగా విద్యార్థులకు ప్రతిరోజూ ఉచితంగా పౌష్టిక అల్పాహారం అందించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో హరే కృష్ణ ఫౌండేషన్ నిర్వహణలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

కొడంగల్‌లో ప్రారంభమైన పథకం

తెలంగాణ బ్రేక్‌ఫాస్ట్ పథకంలో భాగంగా తొలుత కొడంగల్‌లో రూ.2 కోట్లతో కేంద్రీకృత వంటశాలను నిర్మించారు. ఈ వంటశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఇక్కడి నుంచి కొడంగల్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు నిత్యం అల్పాహారం సరఫరా చేస్తున్నారు. అనంతరం మధిర, మంథని, మంచిర్యాల ప్రాంతాల్లోనూ వంటశాలలను ఏర్పాటు చేశారు. వీటి కోసం సింగరేణి రూ.21.03 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించింది. ఇక సింగరేణి, కొత్తగూడెం, భూపాలపల్లి, కాగజ్‌నగర్, మునగాల ప్రాంతాల్లో నిర్మించనున్న వంటశాలల కోసం మరో రూ.38.41 కోట్లను కేటాయించింది. ఈ తొమ్మిది కేంద్రాల ద్వారా పెద్ద సంఖ్యలో పాఠశాలలకు ఆహారం సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పౌష్టికాహారం తయారు చేసి విద్యార్థులకు అందించనున్నారు.

జిల్లాల వారీగా వంటశాలల ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా 23 మండలాల పరిధిలోని 1,310 పాఠశాలలకు అల్పాహారం అందించేందుకు రూ.8.75 కోట్లతో కేంద్రీకృత వంటశాల ఏర్పాటు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల పరిధిలోని 1,029 పాఠశాలలను అనుసంధానిస్తూ రూ.9.61 కోట్లతో వంటశాల నిర్మిస్తున్నారు. ఖమ్మం జిల్లా మధిర కేంద్రంగా 16 మండలాల్లోని 879 పాఠశాలలకు ఆహారం అందించేందుకు రూ.7.53 కోట్లతో వంటశాలను ఏర్పాటు చేశారు. ఖమ్మం ప్రాంతంలో 11 మండలాల పరిధిలోని 639 పాఠశాలలను కవర్ చేసేందుకు రూ.8.96 కోట్లతో మరో వంటశాల నిర్మించనున్నారు.

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల పరిధిలోని 1,008 పాఠశాలలకు కాగజ్‌నగర్ కేంద్రంగా రూ.7.53 కోట్లతో వంటశాల ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల జిల్లాలో 18 మండలాల పరిధిలోని 757 పాఠశాలలకు సేవలందించేలా రూ.7.53 కోట్లతో వంటశాలను ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లాలోని 19 మండలాల పరిధిలో ఉన్న 711 పాఠశాలలకు మంథని కేంద్రంగా రూ.5.97 కోట్లతో వంటశాలను నిర్మించారు. భూపాలపల్లి ప్రాంతంలో ఏడు మండలాల పరిధిలోని 229 పాఠశాలలకు ఆహారం అందించేందుకు రూ.3.56 కోట్లతో వంటశాల ఏర్పాటు చేయనున్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలు!

● అధికారుల పరిశీలనపై అనుమానాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో తప్పిదాలు వెలుగుచూడటం కలకలం రేపుతోంది. ఒకే వ్యక్తి పేరు, తండ్రి పేరు, చిరునామా, పుట్టిన తేదీతో పాటు ఎపిక్ నంబర్ కూడా ఒకేలా ఉన్నప్పటికీ.. వేర్వేరు సీరియల్ నంబర్లతో రెండుసార్లు నమోదు చేయడం అధికారుల జాబితా రూపకల్పన తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని హైదరాబాద్ జిల్లా బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఈ డబుల్ ఎంట్రీల వ్యవహారం బయటపడింది. ఈ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది జిల్లాలు, 156 మండలాల నుంచి మొత్తం 5,99,419 దరఖాస్తులు అందాయి. వీటిని పరిశీలించిన అధికారులు 5,68,105 మందిని అర్హులుగా, 31,314 మందిని అనర్హులుగా గుర్తించారు. అర్హుల జాబితాలో 3,36,668 మంది పురుషులు, 2,31,433 మంది మహిళలు, నలుగురు థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఓటింగ్ నిర్వహణకు 809 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఒకే ఎపిక్ నంబర్‌తో రెండుసార్లు

బహదూర్‌పురా అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నవంబర్ 25న ప్రచురించిన పార్ట్ నంబర్ 809 ఓటర్ల జాబితాను పరిశీలించగా ఒకే వ్యక్తి వివరాలు రెండుసార్లు నమోదైనట్లు గుర్తించారు. సూర్య ప్రవంతి, సూర్య రాజేంద్రకుమార్ పేర్లు 677, 678 సీరియల్ నంబర్లలో వరుసగా కనిపిస్తున్నాయి. ఈ రెండు నమోదుల్లోనూ చిరునామా, విద్యార్హత, వృత్తి, పుట్టిన తేదీ ఒకే విధంగా ఉండటంతోపాటు ఎపిక్ నంబర్ కూడా ఉంది. ఇదే తరహాలో ఎండీ జియా ఉల్ హక్ పేరు 272, 273 సీరియల్ నంబర్లలో రెండుసార్లు నమోదైంది. రెండు ఎంట్రీల్లోనూ తండ్రి పేరు ఎండీ షఫీ ఉల్ హక్, నివాస చిరునామా, పుట్టిన తేదీతోపాటు ఎపిక్ నంబర్ కూడా ఒకేలా ఉన్నాయి. కంపె దినేష్ రాజేశ్వర్ కంపెనీ పేరు సైతం ఒకే చిరునామాతో వేర్వేరు జాబితా పేజీల్లో 201, 202 సీరియల్ నంబర్ల వద్ద కనిపిస్తోంది. ఇందర్‌లాల్ పేరుతో నమోదైన ఎంట్రీలోనూ కుటుంబ సంబంధిత వివరాలను పోల్చి పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలుస్తోంది. దీనిపై అధికారులు దృష్టి సారించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరుతున్నారు.

కరువు పరిస్థితులపై అంచనాకు రేపటి నుంచి కేంద్ర బృందం పర్యటన

● డిసెంబర్ 2 వరకు జిల్లాల్లో పరిశీలన
● ఖరీఫ్ పంట నష్టంపై అధ్యయనం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వర్షాభావ పరిస్థితుల తో ఖరీఫ్ - 2026 సీజన్‌లో తెలంగాణలో వ్యవసాయ రంగంపై పడిన ప్రభావాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించనుంది. ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కరువు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించనుంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ (ఐఎంసీటీ) పంటల పరిస్థితి, వర్షాభావ తీవ్రత, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధ్యయనం చేయనుంది. ఈ పరిశీలన ఆధారంగా సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనుంది.

జాయింట్ సెక్రటరీ నేతృత్వంలో పర్యటన

కేంద్ర వ్యవసాయశాఖ జాయింట్ సెక్రటరీ ఫ్రాంక్లిన్ ఎల్. ఖోబుంగ్ నేతృత్వంలో ఈ బృందం రాష్ట్రానికి రానుంది. వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, ఆహార పంపిణీ తదితర కీలక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను సందర్శించి పంటల సాగు, దిగుబడులపై ప్రభావం, వ్యవసాయ నష్టాలను పరిశీలించనున్నారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఆర్థిక పరిస్థితులను కూడా తెలుసుకునే అవకాశం ఉంది.

నష్టంపై సమగ్ర అంచనా

ఖరీఫ్ సీజన్‌లో తగినంత వర్షపాతం లేకపోవడం వల్ల పంటల సాగు, ఎదుగుదల, దిగుబడులపై ఎలాంటి ప్రభావం పడిందన్న అంశాలపై కేంద్ర బృందం దృష్టి సారించనుంది. కరువు తీవ్రతను అంచనా వేయడంతోపాటు వ్యవసాయరంగానికి ఎదురైన నష్టాలను వివిధ శాఖల అధికారులతో సమీక్షించనుంది. ఈ పర్యటనలో సేకరించిన వివ రాలు, క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా కేంద్రా నికి నివేదిక అందించనుంది. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

పర్యటనకు ముందస్తు ఏర్పాట్లు

కేంద్ర బృందం పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖకు పంపించింది. పరిశీలించాల్సిన ప్రాంతాలు, పర్యటన ఏర్పాట్లపై ఈ నెల 26న రాష్ట్ర అధికారులు ముందస్తు సమావేశం నిర్వహించారు. కేంద్ర బృందానికి అవసరమైన సమాచారం, క్షేత్రస్థాయి వివరాలు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. పర్యటన నేపథ్యంలో ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావంతో నష్టపోయిన రైతులకు సంబంధించిన అంశాలు మరోసారి చర్చకు రానున్నాయి.

పాలమూరుకు తిట్లు కాదు.. నీళ్లు కావాలి

● మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమూరు జిల్లాకు అభివృద్ధి, సాగునీరు అందించడంపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నేతలను తిట్టడానికే ప్రాధాన్యమిస్తున్నారని, పాలమూరు ప్రజలకు సీఎం ప్రసంగాలు, తిట్లు అవసరం లేదని, ప్రాజెక్టుల ద్వారా టీఎంసీల నీళ్లు కావాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు ఒక్కటికూడా ముందుకు సాగలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలతో వలసల నుంచి పాలమూరుకు విముక్తి కలిగిందన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి మైక్ పట్టుకుంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను తిట్టడం తప్ప రాష్ట్రానికి చేసిన అభివృద్ధి గురించి చెప్పడం లేదని విమర్శించారు. కేసీఆర్ నీటిని ఎత్తిపోస్తే, రేవంత్‌రెడ్డి ఢిల్లీకి డబ్బులు ఎత్తిపోస్తున్నారని లక్ష్మారెడ్డి విమర్శించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే పాలమూరు జిల్లాలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారన్నారు. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో వలసలు తగ్గి, రైతులు తిరిగి సాగు వైపు మళ్లారని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపో తల పథకాన్ని 80 శాతం పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడేళ్లలో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం నాలుగు లక్షల కోట్ల అప్పులు చేసిందని, ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు వివరించడం లేదని ఆరోపించారు.

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి జిల్లాకు వస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ప్రజలు ఆశించారని, కానీ సొంత పార్టీ ఎమ్మెల్యేలే తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగినా స్పందించడం లేదని విమర్శించారు. మహిళా సంఘాలను సభలకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నా వారు రావడం లేదని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నా రని, కోయిల్‌సాగర్ నుంచి నీటి తరలింపు ప్రతిపా దనలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత అభిలాష్ రంగినేని తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

● బాధితులకు సత్వర న్యాయం అందించాలి
● పోలీసులకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం

కామారెడ్డి, ఆంధ్రప్రభ ప్రతినిధి: మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ పనితీరు, శాంతిభద్రతల పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పోలీసుల పనితీరును అభినందించారు. సుమారు 20 ఏళ్ల తర్వాత మళ్లీ కామారెడ్డి జిల్లాకు రావడం సంతోషంగా ఉందని డీజీపీ పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎస్పీగా పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో నక్సలిజం, మావోయిస్టుల సంచారం, క్లేమోర్, ల్యాండ్‌మైన్ల భయంతో అనేక సవాళ్లు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రభుత్వ పటిష్ట చర్యలు, పోలీసుల సమష్టి కృషితో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించగలిగామని తెలిపారు. నేడు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర నాయకత్వంలో కామారెడ్డి పోలీసులు చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కవాచ్ ద్వారా ఇతర రాష్ట్రాలకు చెందిన నేర ముఠాలను అడ్డుకోవడం, ఆస్తి సంబంధిత నేరాలను నియంత్రించడం ప్రశంసనీయమన్నారు. సైబర్ నేరాల నియంత్రణలోనూ జిల్లా పోలీసులు మెరుగైన పనితీరు కనబరుస్తున్నారని కొనియాడారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, నేరస్తులు, హిస్టరీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ శాంతిభద్రతలను సమర్థవంతంగా కాపాడుతున్న అధికారులను, సిబ్బందిని అభినందించారు. కామారెడ్డి జిల్లాలో జాతీయ రహదారులు అధికంగా ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ కవాచ్ చెక్‌పోస్టుల ద్వారా అంతర్రాష్ట్ర నేర ముఠాల కదలికలను అడ్డుకోవడంతోపాటు గంజాయి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల సమస్య దేశ భవిష్యత్తుకు పెను సవాలుగా మారిందని డీజీపీ అన్నారు. యువతను ఈ మహమ్మారి నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 2029 డిసెంబర్ 31 నాటికి దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. నిరంతరం విధుల ఒత్తిడిలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా చేయడంతోపాటు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ సమీక్షలో మల్టీ జోన్-1 ఐజీపీ కార్తికేయ, జోన్-3 ఇన్‌చార్జి డీఐజీ సున్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ సీపీ డీఐజీ కె. నారాయణ నాయక్